
# నీటి పారుదల సమస్యలను పరిష్కరించండి

**ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మలను కలిసిన ఎంపీ వేమిరెడ్డి**



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని పలు నీటి పారుదల సమస్యలను పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కోరారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిమ్మల రామానాయుడుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇరిగేషన్‌కు సంబంధించి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా కనిగిరి రిజర్వాయర్ అభివృద్ధిపై ఆయనతో మాట్లాడారు. కనిగిరి రిజర్వాయర్ ఆధునికీకరణ ప్రాధాన్యాన్ని మంత్రికి వివరించారు. అలాగే పలు పెండింగ్ ప్రాజెక్టుల పనుల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నెల్లూరు జిల్లాలో నెలకొన్న నీటి పారుదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.


నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 29 జనవరి 2025 | పేజీలు 8




# ఇంత బరితెగింపా..!

- ప్రభుత్వ భూముల్లో చెట్లు నరికివేత
- యథేచ్ఛగా ఆ చెట్ల కర్ర అమ్మకాలు
- రూ.వేలల్లో సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు

పచ్చని చెట్లను నరకడంలోనూ అక్రమార్కులు బరి తెగించారనడానికి ఇది ఒక నిదర్శనం. అది కూడా ప్రభుత్వ భూముల్లో చెట్లను నరికి, ఆ చెట్ల కర్రను యదేచ్ఛగా అమ్మకాలను సాగిస్తూ.. వేలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. అయితే సంబంధిత అటవీ రెవెన్యూ శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నడంతో వారి ఇష్టారాజ్యమైంది. పట్టపగలే ట్రాక్టర్లతో కర్రను తరలిస్తున్న పట్టించుకునే నాథుడే కరువవడంతో అక్రమార్కుల పని సులభతరమైంది. ఈతంతు జిల్లాలోని మర్రిపాడు మండలం పల్లవోలు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో జరుగుతోంది.

*-- వివరాల్లోకి వెళ్తే..*

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

జిల్లాలోని మర్రిపాడు మండలం పల్లవోలు రెవెన్యూ ప్రభుత్వ భూముల్లో అక్రమ కర్ర వ్యాపారం జోరుగా సాగుతోంది. అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లో ఉన్న చెట్లను నరికి వాటికి ఉన్న కర్రను యదేచ్ఛగా వేలాది రూపాయలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో ప్రస్తుతం పొగాకు పంట సాగులో ఉంది. ఆ పొగాకును క్యూరింగ్ చేయాలంటే బేరన్లకు సరిపడు కర్ర ఎంతో అవసరం. దీంతో ఆ పొగాకు రైతులు కర్ర కోసం నానా అవస్థలు పడుతుంటారు. ఆ రైతులు అవసరాన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు ఇలా ప్రభుత్వ భూముల్లో అమ్మి సొమ్ము చేసుకోవడం పరిపాటిగా మారింది. ఒక టన్ను ధర 3500 నుంచి 4 వేల రూపాయల వరకు పలుకుతుండడంతో రైతులు మరో గత్యంతరం లేక ప్రస్తుత సీజన్‌కు అవసరమైనందున కొనుగోలు చేయక తప్పలేదు. ఇలా కర్రకు డిమాండ్ పెరుగుతుండడంతో పల్లవోలు గ్రామంలోని కొంత మంది బరి తెగించి ప్రభుత్వ భూముల్లోకి ప్రవేశించి కూలీలతో కర్రను కొట్టించి యదేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. గత మూడు రోజుల నుంచి ఈ తంతు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వారి ఇష్టారాజ్య మైంది. ప్రభుత్వ భూముల్లో కర్రను ఇష్టారాజ్యంగా అమ్ముతున్న అధికారులు పట్టించుకోవడం ఎందుకు మానేశారో అర్థం కావడం లేదని గ్రామంలోని కొంతమంది ఆరోపిస్తున్నారు. ఈ మేరకు గ్రామస్తులు కొంత మంది స్థానిక తహసిల్దార్ కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని కర్ర అక్రమ రవాణాను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.



### తగు చర్యలు తీసుకుంటాం :

**అనిల్ కుమార్, ఇంచార్జ్ తహసిల్దార్**

పల్లవోలు గ్రామానికి చెందిన కొందరు తమకు ఫిర్యాదు చేయడం వాస్తవమేనన్నారు. విచారించి తగు చర్యలు తీసుకుంటాం. అటవీ శాఖ అధికారులు కూడా తెలియజేస్తాం. కర్రను రవాణా చేసి ఉంటే తగు అపరాధ రుసుములను విధిస్తాం.



## వైసీపీ నాయకులపై కక్ష సాధింపు

# చర్యలు తగవు

- నిట్టనిలువునా కూల్చేసిన వైసీపీ నాయకుడు బాలకృష్ణారెడ్డి ఇల్లు
- టీడీపీ నాయకుల తీరుపై మాజీ మంత్రి కాకాణి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ధ్వజం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు సీటీ నియోజకవర్గ ఇంచార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాలాజీ నగర్‌లోని మున్సిపల్ అధికారులు నిట్టనిలువునా కూల్చేసిన వైసీపీ నాయకుడు బాలకృష్ణారెడ్డి ఇంటిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ చేసిన దౌర్జన్యకాండకు వ్యతిరేకంగా నిరసన తెలియజేసి, పార్టీ అండగా ఉంటుందని బాలకృష్ణ రెడ్డికి భరోసానిచ్చి టీడీపీ నేతలను హెచ్చరించారు. బాలకృష్ణారెడ్డితో మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసానిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడులు, ధమనకాండ నిర్వహిస్తుందన్నారు. అందుకు పరాకాష్టగా బాలకృష్ణారెడ్డి ఇంటిని దౌర్జన్యంగా కూల్చి వేశారని పేర్కొన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లను మంత్రి నారాయణ, శ్రీనివాసులు రెడ్డిలు కూల్చి వేస్తామంటే.. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇదేమైనా వారి జాగీరు అనే రీతిలో వ్యవహరిస్తే.. కూటమి నేతలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి నారాయణకు నెల్లూరు ప్రజలు 70 వేలకుపైగా మెజారిటీ ఇచ్చి గెలిపించింది సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడానికా ? అని ప్రశ్నించారు. మంత్రి నారాయణ నెల్లూరు నగరంలో సామాన్యులనే కాదు, వైద్యులను -మిగతా 2లో

## చంద్రబాబు..

# ది గ్రేట్ మోసగాడు

- ఎన్నికల హామీల అమలుపై చేతులెత్తేశారు
- సచివాలయం సాక్షిగా.. సూపర్ సిక్స్ అమలు ఉండదంటూ స్పష్టం
- ఎన్నికల ముందు హామీలు. అధికారంలోకి వచ్చిన తరువాత ఎగవేతలు
- నీతి అయోగ్ లెక్కలను తనకు అనుకూలంగా మలుచుకున్నారు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజం

5లో..



ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి, హామీలతో కనికట్టు చేసిన ది గ్రేట్ మోసగాడు చంద్రబాబు ఎట్టకేలకు తన ముసుగు మొత్తం తీసేశారని కాకాణి మండిపడ్డారు.

# జలగణన ఎంతో ముఖ్యం : జేసీ కార్తీక్







**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేయడానికి తద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడానికి జలగణన ఉపయోగపడుతుందని జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అన్నారు. జిల్లాలో 7వ చిన్నతరహా నీటి వనరుల గణన, 2వ జలాశయాల గణనను నిర్వహించేందుకు గణకులకు జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ నిర్ణయం మేరకు జరుగుచున్న చిన్నతరహా నీటి వనరుల, జలాశయాల గణనను పక్కాగా నిర్వహించాలన్నారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా చేసే ఎన్యూమరేషన్‌లో మొత్తం ఐదు షెడ్యూల్స్ గ్రామ, పట్టణ, భూగర్భ జల వనరుల పథకాల, ఉపరితల జలవనురుల పథకాల, వాటర్ బాడీ షెడ్యూల్స్ గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణలో మొబైల్ యాప్‌లోని గణనకు సంబంధించి అన్ని విషయాలపై అవగాహన పెంచుకుని, అనుమానాలను నివృత్తి చేసుకొని మండల స్థాయిలో మిగిలిన వారికి శిక్షణ అందించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి పారదర్శకంగా, తప్పులకు తావులేని విధంగా ఎన్యూమరేషన్ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఓ నరసింహారావు, సహాయ సంచాలకులు అయేషా, ఎస్ఓ శ్యామ్ కుమార్, వివిధ మండలాల ఏఎస్ఓలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులపై కక్ష సాధింపు చర్యలు తగవు



(మొదటి పేజీ తరువాయి)

కూడా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగతోటలోని డాక్టర్లకు సంబంధించిన హాస్పిటల్ నేమ్ బోర్డులను తొలగిస్తూ, వారి కట్టడాలను కూల్చివేస్తూ.. మరి కొందరి కట్టడాలను కూల్చివేస్తామంటూ బెదిరింపులకు దిగుతూ, డాక్టర్లను మంత్రి నారాయణ భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమపాలన కొనసాగిస్తున్నారన్నారు. నెల్లూరులో పేద, మధ్యతరగతి వారి ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేస్తూ.. మంత్రి నారాయణ నెల్లూరును సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా చిన్న చిన్న ఇళ్లను కూడా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ టేపులతో కొలిపించి మరి పన్నులు వేస్తూ ప్రజలను పీడించుకుని తింటున్నాడని దుయ్యబట్టారు. పన్నులు కట్టలేని స్థితిలో ఉన్న పేదవారిపై జులం ప్రదర్శిస్తూ.. వారి ఇంటి కరెంట్ కనెక్షన్, మంచినీటి కనెక్షన్‌లు కట్ చేసి నారాయణ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే కాదు ప్రజలు ఎవరిపైనైనా తెలుగుదేశం పార్టీ చేస్తున్న అక్రమాలను ముందుగా తెలియజేస్తే వారికి పార్టీ అండగా ఉండడమే కాకుండా వారి పక్షాన నిలబడి న్యాయ పోరాటం చేస్తామని తెలియజేశారు.

# హెల్మెట్‌ధారణ సర్వదాశ్రేయం : సీఐ గంగాధర్

### జెండా ఊపిన కమీషనర్ గంగాప్రసాద్




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ద్విచక్రవాహనాకారులు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపడం అత్యంత శ్రేయస్కరమని ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ పేర్కొన్నారు. హెల్మెట్ల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా మంగళవారం ఆత్మకూరులో పెద్దఎత్తున పోలీసులు హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని స్థానిక మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. సిఐ గంగాప్రసాద్, ఎస్ఐ షేక్ జిలానీలు హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలపై ముందు నడవగా స్టేషన్ మహిళా పోలీస్, సచివాలయాల మహిళా పోలీసులు హెల్మెట్లు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద నుండి ఎల్ఆర్‌పల్లి, సోమశిల రోడ్డు సెంటర్, బీఎస్ఆర్ సెంటర్, జేఆర్‌పేటల మీదుగా మున్సిపల్ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ సీఐ గంగాధర్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురైన సమయంలో అధికంగా తలకు గాయాలై మృతి చెందిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. స్వయం ప్రాణ రక్షణ కోసం ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని ఆయన సూచించారు. అందరికీ తగిన అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా ముందుగా పోలీస్ సిబ్బంది హెల్మెట్లు ధరించి వాహనాలు నడిపేలా నిర్ణయించామన్నారు. అందరూ తగు జాగ్రత్తలో భాగంగా హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని సీఐ గంగాధర్ కోరారు. హెల్మెట్లు ధరించకుంటే తమవంతుగా కేసులు కూడా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. తరచూ తాము తనిఖీలు నిర్వహిస్తామని కూడా గంగాధర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు షేక్ జిలాని, ఎస్.సాయిప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొనగా మహిళా పోలీసులు అధిక సంఖ్యలో పాల్గొని హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలతో ర్యాలీలో పాల్గొన్నారు.

## అధ్వాన్నపు రోడ్డులో అవస్థల ప్రయాణం



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆర్‌అండ్‌బీకి సంబంధించిన పొదలకూరు రోడ్డు అధ్వాన్నంగా మారింది. దుర్భరమైన ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే ప్రజలు పడే అవస్థలు వర్ణాతీతం. నగరంలోని బట్వాడిపాలెం వద్ద ఈ రోడ్డు దుర్భరంగా ఉంది. అదేవిధంగా పద్మావతి సెంటర్, నిప్పో సెంటర్, డైకస్ రోడ్డు ప్రాంతంలో రోడ్డు అధ్వాన్నంగా ఉంది. కొన్నిచోట్ల ఇటీవల ఆర్‌అండ్‌బీ అధికారులు ప్యాచ్‌లు వేసినప్పటికీ కొన్ని చోట్ల రోడ్లు గుంటలు, గుంటలుగా మారి వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. నిత్యం రద్దీ ఉండే ఈ రోడ్‌లో వాహనాలు జోరు ఎక్కువైంది. ఈ అధ్వాన్నపు రోడ్లతో నిత్యం అవస్థల ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా ఈ రోడ్డు మార్గంలో తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు పూర్తిస్థాయిలో ప్యాచ్‌లు వేయకపోవడంతో చాలాచోట్ల రోడ్లు గుంటలమయంగా మారింది. దీంతో ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా నిత్యం స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు సైతం ఆటోలో అవస్థలు పడుతూ వెళ్తున్నారు. ఇకనైనా ఆర్‌అండ్‌బీ అధికారులు పొదలకూరు రోడ్డు ప్రాంతంలో దెబ్బతిన్న గుంటలకు పూర్తిస్థాయిలో ప్యాచ్‌లు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## సీఐను సన్మానించిన 'మాదాల'



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారత గణతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఉత్తమ సీఐగా జిల్లాస్థాయిలో ఎస్పి కృష్ణకాంత్ నుండి అవార్డు అందుకున్న ఆత్మకూరు సీఐ జి.గంగాధర్‌ను మంగళవారం ఆత్మకూరు చెరువు సాగునీటి సంఘ చైర్మెన్, టీడీపీ నాయకుడు మాదాల మస్తాన్ నాయుడు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సీఐ గంగాధర్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించిన మస్తాన్‌నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇదేమాదిరిగా ఉత్తమ సేవలందించి రాష్ట్రస్థాయి అవార్డు పొందాలని మస్తాన్ నాయుడు ఆకాంక్షించారు.

## పంటల్లో ఎలుకల నివారణకు తగు చర్యలు తీసుకోవాలి






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సాగులో ఉన్న పంట ల్లో ఎలుకల నివారణకు రైతులు తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు వి.దేవసేనమ్మ కోరారు. మంగళవారం మండలంలోని అప్పారావుపాళెం, బట్టేపాడు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పొలాల్లో సాగులో ఉండే పైర్లలో ఎలుకలు అధికంగా ఉంటున్నాయని, వాటిని నివారించేందుకు బ్రోమోడయాలిన్ మందును వినియోగించాలన్నారు. ఆ మందును తయారు చేసే విధానాన్ని వారు చేసి చూపుతూ వివరించారు. వాడే విధానాన్ని గురించి కూడా వివరించారు. బ్రోమోడయోలిన్ మందును ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని, అవసరమైన రైతులు పొందాలన్నారు. అందరూ సామూహికంగా ఎలుకల నివారణా చర్యలు చేపడితే నష్ట శాతాన్ని తగ్గించవచ్చుని ఆమె పేర్కొన్నారు. రైతులు పంటలసాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల వినియోగం, సస్యరక్షణ తదితర అంశాలు, రైతులకు అమలుచేస్తున్న ప్రభుత్వ పథకాలు, ఇ-క్రాప్‌నమోదు తదితర అంశాల గురించి వ్యవసాయాధికారి కిషోర్‌బాబు వివరించారు. అనంతరం రైతులతో కలిసి వారు పొలాల్లో పర్యటించి పైర్లను పరిశీలించి రైతులకు అన్ని అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో విఏఏలు ఏ.ఝాన్సీరాణి, డి.అర్చన, అప్పారావు పాళెం, బట్టేపాడు రైతులు పాల్గొన్నారు.

## సూర్య డైరీని ఆవిష్కరించిన ఎంపీడీవో



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శైలేంద్ర కుమార్ ఆధ్వర్యంలో సూర్య క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను ఎత్తిచూపడంలో ముందుందని, ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సూర్య పత్రిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# డీఎస్పీకి అభినందనలు తెలిపిన వైద్యులు



కావలి, మేజర్‌న్యూస్ : పట్టణంలో ఏరియా వైద్యశాలకు అక్టోబర్ 21వ తేదీన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా డీఎస్పీ శ్రీధర్ చొరవ తీసుకొని ఏరియా వైద్య శాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 72 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు డీఎస్పీ సహకారంతో అందించారు. అసలే ప్రభుత్వ వైద్యశాల ఇక్కడికి వచ్చు రోగులు పేదవారు కనీసం రక్తము తక్కువైన బాలింతలకు కానీ ప్రమాదాలు జరిగినప్పుడు కావలసిన రక్తం చాలా తక్కువగా ఉంటున్న సమయంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి మంచి వ్యక్తికి గణతంత్ర దినోత్సవం రోజు తను చేసిన సేవలకు గాను పట్టణ శాంతి భద్రతల విషయంలోనూ విశిష్ట సేవా పురస్కారాన్ని తీసుకోవడం జరిగింది. ఇందుకు గాను ఏరియా వైద్యశాల సూపర్నెంట్ మరియు ఆర్ఎంఓ ప్రమీల, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి, డాక్టర్ ప్రణీత, బ్లడ్ వారియర్స్ టీం, నిర్వాకులు వినయ్, మహమ్మద్ అబ్దుల్ అలీమ్ తో కలిసి డీఎస్పీ కార్యాలయంలో తన చాంబర్లో ఆయన్ని మొక్కను బహుకరించి అభినందించారు. అనంతరం డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ.. పోలీసులు ప్రజలపై అంకిత భావంతో పనిచేస్తారని, అందులో భాగంగానే ప్రతి సంవత్సరం పోలీసుల అమరవీరుల దినోత్సవం రోజున రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి తమ రక్తంతో ప్రాణాలు కాపాడుతున్నారన్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ ఉన్నదని తెలిసి, ఏరియా వైద్యశాలకే రక్తం అందించాలని మావంతు సహకారం అందించడం జరిగిందని తెలిపారు.

## పలువురిని పరామర్శించిన మాలేపాటి



కావలి, మేజర్‌న్యూస్ : కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో తుమ్మల జయరామయ్య అనారోగ్యంతో బాధపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు వైద్యశాల కెళ్ళి వారిని పరామర్శించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మీ కుటుంబానికి అండగా నేనుంటానని కుటుంబ సభ్యులకు భరోసాని కల్పించారు. అలాగే శుభ్రతము కూడా వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమెను నారాయణ వైద్యశాల కెళ్ళి పరామర్శించారు. ఆమె కుటుంబ సభ్యులు కూడా ధైర్యం చెప్పారు.

# చేనేత వస్త్రాల తయారీలో ఏపీ అగ్ర భాగం



- ఇతర రాష్ట్రాలపై మోజు ఎందుకు.?
- చేనేతల కడుపు కొడుతున్న రాష్ట్ర జౌళి శాఖ అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేతన్నలు
- సీఎం, డిప్యూటీ సీఎం చర్యలు తీసుకోవాలి చేనేతల డిమాండ్

నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వెంకటగిరి పాటూరు నారాయణరెడ్డిపేట సంగం కావలి ఎడవల్లి జమ్మారం వింజమూరు గూడూరు చెన్నూర్ ములుముడి సౌత్ మోపూర్ గుమ్మల దిబ్బ చామదల ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ధర్మవరం గుంటూరు జిల్లాలోని మంగళగిరి బాపట్ల జిల్లాలోని చీరాల కృష్ణా జిల్లాలోని ఘంటసాల నలుమూలల చేనేత వస్త్రాలు తయారు చేసే అవకాశాలు ఉన్నప్పటికీ రాష్ట్రంలోని జౌళి శాఖ అధికారులు కొంతమంది ఇతర రాష్ట్రాల పై మోజు చూపిస్తూ అవినీతికి ఆశపడి నేతన్నల కడుపు కొడుతున్నారని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, తెలంగాణ నుండి వస్త్రాల సేకరణలో ఎవరి హస్తముందో బహిర్గతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ నుండి వస్త్రాల దిగుమతులు ఆ వ్యాపారుల మాయాజాలంలో పడి రాష్ట్రంలోని నేతన్నల కడుపు కొడుతున్నారని, ఇది బాధాకరమైన విషయమని తెలియజేశారు. అదేవిధంగా అవినీతికి పాల్పడుతున్న అధికారులపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదులు అందాయని తెలుస్తుంది. ఈ అవినీతి అక్రమాలను రాష్ట్రంలోని పెద్దలు చొరవ తీసుకొని అలాంటి అధికారులపై చర్యలకు ఉపక్రమించాలని నేతన్నలు కోరుతున్నారు. నేతన్నలు ఆప్కో కు వస్త్రాలు సరఫరా చేస్తామని నేతన్నలు అడిగేందుకు వెళితే కమిషన్లు తీసుకునే అలాంటి అధికారి లోనికి కూడా అనుమతించకపోవడం సిగ్గుచేటని ఇదేనా నేతన్నలను ఆదుకునే ఏసులుబాటు అని ప్రశ్నిస్తున్నారు. మూడు లక్షల మంది పైగా చేనేతలు, రెండు లక్షల పైగా మగ్గాలు ఉంటే కనీసం నూలు, ముడి సరుకులు అందించకుండా చేనేత రంగాన్ని జౌళి శాఖ నిర్వీర్యం చేస్తుందని రాష్ట్రంలోని నేతన్నలు వాపోతున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని తెలంగాణలో సేకరించిన వివరాల ఆధారాలతో ఏపీ విజిలెన్స్‌కు నేతన్నల ఫిర్యాదు చేసిన విషయాన్ని మరోసారి ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందని ఆయన ఆశిస్తున్నానని అన్నారు.

## గంగానదిలో పవిత్ర స్నానంను
# కించపరుస్తూ మాట్లాడడం సరికాదు

● బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్

నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : కుంభమేళాలో గంగా నదిలో కోట్లాదిమంది పవిత్ర స్నానం ఆచరించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ కించపరుస్తూ మాట్లాడడాన్ని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఒక ప్రకటనలో ఖండించారు. గంగా నదిలో స్నానం చేస్తే పేదరికం పోతుందా? అని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించడం వేల సంవత్సరాలుగా భారతీయులు అనుసరిస్తున్న సనాతన ధర్మాన్ని అవహేళన చేయడమే అవుతుంది. దాదాపు 50 సంవత్సరాలు పాటు కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని పాలించిన సమయంలో కూడా కుంభమేళాలో పవిత్ర స్నానాలు జరిగిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు ఎలా మర్చిపోయారో అర్థం కావడం లేదని రమేష్ పేర్కొన్నారు. కుంభమేళాలో పవిత్ర స్నానం చేయడం హిందువుల జీవితాలలో తపస్సు ధ్యానం మోక్ష మార్గాల ఆధ్యాత్మిక శక్తిని పెంచుకునేందుకే గంగా నదిలో పవిత్ర స్నానాలు చేస్తారనే జ్ఞానం కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు లోపించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి నేతలు సైతం పగలు విమర్శించి రాత్రి సమయంలో ప్రయాగ్ రాజ్‌లో స్నానమాచరించిన సిసి ఫుటేజ్ సైతం బయటకు వచ్చాయి. సనాతన ధర్మం పట్ల తమ విశ్వాసాలను హిందువులు అనుసరిస్తూ ఉండడంతో రాజకీయ దుర్బుద్ధి తో మోదీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసి విమర్శించడంలో భాగంగానే గంగా నదిలో పవిత్ర స్థానాలు చేస్తే పేదరికం పోతుందా? అని కాంగ్రెస్ పార్టీ దిక్కుతోచని స్థితిలో వ్యాఖ్యానం చేస్తుందని రమేష్ విమర్శించారు.

## నేడు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు

బోగోలు, మేజర్‌న్యూస్ : మారుతున్న జీవనశైలిని బట్టి సంవత్సరానికి ఒకసారి ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్ష చేయించడం మంచిదని డాక్టర్ ఆనంద్ సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బచ్చు అమరావతి చారిటబుల్ ట్రస్ట్ బోగోలు, చైర్మన్ బచ్చు కృష్ణ కుమార్ సహకారంతో హెచ్‌సిజిఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ ఒంగోలు వారు, బోగోలు మండల వైద్యుల ఆధ్వర్యంలో బోగోలు పంచాయతీ ఆఫీస్ ప్రక్కన ఉన్న శ్రీ షిరిడి సాయి బాబా మందిరం నందు నేడు ఉదయం 10 గంటల నుండి గంటల వరకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్‌కు మందులు వాడుతున్న వారు వాడే మందుల చీటీని తప్పనిసరిగా తమతో తీసుకొని రావాలని, ఉచిత పరీక్షల కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన హెల్త్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇన్సూరెన్స్‌లు కదుతున్న ఇన్సూరెన్స్ పత్రాలు తీసుకొని రావాలని తెలిపారు. క్యాన్సర్ పరీక్షలను ప్రముఖ క్యాన్సర్ వైద్యులు ఒంగోలు, డాక్టర్ ఆళ్ల దీప్తి, (డిఆర్ఎన్‌బి) సర్జికల్, అంకాలజిస్ట్ గారిచే నిర్వహించి పేషెంట్లు కావలసిన మందులను ఉచితంగా అందజేస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు స్థానిక డాక్టర్లు,బచ్చు అమరావతి ట్రబుల్ ట్రస్ట్ మెంబర్లు వెంకన్న, తోటపల్లి సాగర్, ఎస్.శ్రీనివాసులు, మధు తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీలో సేవ పురస్కారం

బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : ఈనెల 26వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో సేవా పురస్కారం ప్రతిరోజు వేకువ జామున లేచి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీని స్వచ్ఛ నగర పంచాయతీగా తీర్చిదిద్దుతూ ప్రజలకు స్వచ్ఛ బుచ్చిరెడ్డిపాలెం అందిస్తూ, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా వానల్లో, ఎండల్లో, చలిలో, తుఫాన్లో, రాత్రింబవళ్లు, దుర్గంధమైన వాసన వచ్చిన, మురికినైనా, చనిపోయిన జంతువులైన సరే వారి ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా సైనికులుగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను గౌరవించే మనసు అధికారులకి, పాలకులకు ఇవ్వాలని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని వేడుకుంటున్నానని బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు తెలిపారు.

## బీసీలకు స్వయం ఉపాధి కల్పన రుణాలు



సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బీసీల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ పలు రకాలు రుణాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది ఇందులో భాగంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన పరికరాలు ట్రాన్స్‌పోర్ట్ చిన్న పరిశ్రమలు బిజినెస్ సంబంధించిన రుణాల కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చు అదేవిధంగా బీఫార్మసీ, డి ఫార్మసీ, చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు జనరిక్ మెడికల్ షాపులకు దరఖాస్తు దరఖాస్తు చేసుకోవచ్చును. ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా 30/01/2025 నుండి దరఖాస్తు చేసుకోవచ్చని దరఖాస్తు చివరి తేదీ 08/02/2025 నాటికి దరఖాస్తు గడువు ముగుస్తుందని తెలిపారు. బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఓబీఎంఎంఎస్ పోర్టల్లో అవసరమగు డాక్యుమెంట్లు తీసుకొని సకాలంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సైదాపురం మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు.

ప్రజా జ్యోతి చైతన్య కళావేదిక ఆధ్వర్యంలో..

# రెండు గొప్ప పద్య నాటక ప్రదర్శన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నటరత్న పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని బుజబుజ నెల్లూరు 25వ డివిజన్ నందు 27-1-2025 రాత్రి ఆరు గంటల నుండి సాంస్కృతి కార్యక్రమాలు, సత్యహరిచంద్ర మరియు బాలనాగమ్మ అను పౌరాణిక పద్య నాటకాలను ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ప్రజా జ్యోతి చైతన్య కళావేదిక ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. టిడిపి కూటమి ప్రభుత్వం కళాకారులను కలను ఆదుకుంటుందని కలలకు నిలయమైన మన నెల్లూరు ప్రాంతంలో ఎంతోమంది కళాకారులు మన రాష్ట్ర దేశ చరిత్రలో ఉన్నదని ఇలాంటి కళాకారుల ప్రదర్శన ఎంతో అభినందనీయమని ఎన్టీఆర్ జీవిత చరిత్రను కొనియాడారు. ఆయన ఒక కళాకారుడుగా ఉండి తొమ్మిది నెలల కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవనత్తకి పాత్రలో విజయరాణి భవాని పాత్రలో మంద వెంకటరావు చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ మాట్లాడుతూ.. ప్రజాజ్యోతి కళా చైతన్య వేదిక చైర్మన్ అయిన రమణశ్రీ మీ అభినందిస్తూ మన భారతదేశ కళలను సాంప్రదాయాలను ఇలాంటి కళావేదిక ద్వారా బ్రతికించుకోవాలని తెలియజేశారు. అనంతరం గౌరవ అతిథిగా జెన్ని రమణయ్య మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వం గతంలో కళాకారులకు తగిన ప్రోత్సాహం కల్పించిందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా వారికి తగిన గుర్తింపు ఇస్తామని పేర్కొన్నారు. ఈ కళా వేదిక ఎనిమిది సంవత్సరాల నుండి ఎంతోమంది కళాకారులతో ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దిపూడి నరసింహాగిరి, జీవన్ జ్యోతి స్వచ్ఛంద సేవా వ్యవస్థాపకులు మంద వెంకటరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు మిరియాల వెంకటరమణయ్య, సభ్యులు, వెంకటాద్రి, సింహాద్రి కామాక్షి ఆదిలక్ష్మి బుజ్జమ్మ శిరీష నాగమణి గంగ తదితరులు రంగస్థలం నాటకాలలో పాల్గొన్నారు. కళావేదిక చైర్మన్ రమణశ్రీ మాట్లాడుతూ.. ఈ పౌరాణిక జానపద నాటకాలను కళాకారులు కళాభిమానులందరూ వచ్చి జయప్రదం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వ అధికారులకు, కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గంగపట్నం గ్రామంలో పొలం పిలుస్తోంది



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరు పేట మండలంలోని గంగపట్నం గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ వారు నిర్వహించారు. ఇందుకూరు పేట సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. క్షేత్ర సందర్శనలో భాగంగా కేఎన్ఎ-1638, ఆర్ఎన్ఆర్-15048 రైతుల వరి పొలాలలో ముందుగానే వెన్నుతీయడాన్ని వ్యవసాయ అధికారులు గమనించడం జరిగింది. ఈ సందర్భంగాఏ డిఏ ఏ.రాజ్ కుమార్ మాట్లాడుతూ.. వరిలో వచ్చు బ్యాక్టీరియా ఎండు గడ్డి తెగులు, వాటి లక్షణాలు, వాటి నివారణ గురించి క్షేత్రస్థాయిలో రైతులతో చర్చించారువరిలో వచ్చు మాని పండు తెగులు యొక్క లక్షణాలు, వాటి నివారణ చర్యలను గురించి కూడా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియజేశారు. రైతులందరూ వారు వేసిన పంటలను ఆన్లైన్లో ఈ క్రాప్ లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ పంటలో నమోదు చేసుకున్న రైతు పంటలను మాత్రమే ప్రభుత్వం వారు మద్దతు ధరకు కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు. వ్యవసాయదారులు సిఫారసు మేరకు ఎరువులు వాడాలని రైతులకి సూచించారు. ఎంఏఓ డి.రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. కేఎన్ఎమ్ -1638, ఆర్ఎన్ఆర్ -15048 వరి రకాలను నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 మధ్య నారు, నాట్లు పూర్తి చేసుకోవాలి రైతులకు తెలియజేశారు. ఈ వరి రకాల నారును 20 నుంచి 25 రోజులు లోపల మధ్యలో మాత్రమే నాట్లు వేసుకోవాలని తెలిపారు. నవంబర్ 15 తేదీ కంటే ముందు డిసెంబర్ 15వతేది తర్వాత నారు, నాట్లు వేసుకోకూడదు అని తెలియజేశారు. నివారణ చర్యలు గురించి కూడా వారు తెలియజేశారుఒక ఎకరా పొలానికి ఒక బస్తా యూరియా, 15 కిలోల పొటాష్ కలిపి, ఒక వారం మధ్యలో, రెండు దఫాలుగా పొలం పైన వేసుకోవాలని సూచించారు. ఇలా వేసుకోవడం, పిల్ల వెన్నులు కూడా వచ్చి, నష్టాన్ని నివారించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వీఏఏ సుదిక్షణ, నరహరి పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాలో 33 మంది నిరుద్యోగులు ఎంపిక




**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు పట్టణంలోని టిఆర్ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మెగాజాబ్ మేళాలో 61 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. జాబ్ మేళాకు వచ్చిన నిరుద్యోగులను ఇంటర్వ్యూలు జరగగా 33 మందికి సెలెక్ట్ అయ్యారని, వారికి ఆఫర్ లెటర్స్‌ను కంపెనీ వారు విడుదల చేయడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి నిరుద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ మెగా జాబ్ మేళాకు వచ్చిన నిరుద్యోగులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. నిరుద్యోగులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుగాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎంపీడీవో అప్పాజీని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సన్మానించారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షిస్తూ సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కరీముల్లా, పంచాయతీ కార్యదర్శులు నాగూర్, వీరేంద్ర, జూనియర్ అసిస్టెంట్లు సమద్, రంగనాయకులు, డీఈవో ఇమ్రాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిమెంట్రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మంగళవారం సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ పీ.సామ్రాజ్యం, ఉపసర్పంచ్ షేక్ ముర్తుజాహుస్సేన్లు ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.లక్షతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పుటూరి శ్రీనివాసులు, నాయకులు రియాజ్, ఉప్పుటూరి హరి, మాబాషా, యస్థాన్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.


## బంగారు గరుడ సేవ ఉత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం రంగాణాయకుల పేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు బుధవారం జనవరి 29న తై అమావాస్య సందర్భంగా సాయంత్రం 6.00 గంటలకు శ్రీ రంగనాధ స్వామి వారికి బంగారు గరుడ సేవ ఉత్సవం జరుగును. కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, మంచి కంటి శ్రీనివాసులు చైర్మన్, ధర్మకర్తల మండలి వారు తెలియజేశారు.

## స్వయం ఉపాధి పథకాల కొరకు ఓబీఎంఎంఎస్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీఓ

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ, కాపు, కార్పోరేషన్ లద్వారా స్వయం ఉపాధి పథకాలు మంజూరు కొరకు ఓబీఎంఎంఎస్ పోర్టల్ నందు దరఖాస్తు జనవరి 30 నుండి ఫిబ్రవరి 7వ తేదీలోగా చేసుకోవాలని బుచ్చి ఎంపీడీవో శ్రీహరి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఫిబ్రవరి 8 నుండి 11 వరకు దరఖాస్తుల పరిశీలన మండల అధికారులు, బాంక్ అధికారులు క్షేత్ర పరిశీలన చేసి, లబ్ధిదారుల ఎంపిక ఫిబ్రవరి 12 నుండి 14 వరకు బ్యాంకర్లు అనుమతి ఇచ్చిన లబ్ధిదారుల జాబితా మంజూరు కొరకు జిల్లా అధికారులకు ఫిబ్రవరి 17 నుండి 20 వరకు, జిల్లా కలెక్టర్ మంజూరు ఫిబ్రవరి 21 నుండి 23 వరకు, ఓబీఎంఎంఎస్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు.



# నారా చంద్రబాబు నాయుడు ది గ్రేట్ మోసగాడు

- ఎన్నికల హామీల అమలుపై చేతులెత్తేశారు
- సచివాలయం సాక్షిగా సూపర్ సిక్స్ అమలు ఉండదంటూ స్పష్టం
- ఎన్నికల ముందు హామీలు అధికారంలోకి వచ్చిన తరువాత ఎగవేతలు
- నీతి అయోగ్ లెక్కలను తనకు అనుకూలంగా మలుచుకున్నారు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి, హామీలతో కనికట్టు చేసిన దీ గ్రేట్ మోసగాడు నారా చంద్రబాబు ఎట్టకేలకు తన ముసుగు మొత్తం తీసేశారని మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర సచివాలయం సాక్షిగా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కుదరదు అంటూ చాలా స్పష్టంగా చంద్రబాబు తేల్చి చెప్పేశారని అన్నారు. ఎలాంటి సంకోచం, భయం లేకుండా ప్రజలను మోసం చేయగల ఘనుడు చంద్రబాబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద సృష్టించిన తరువాతే హామీల అమలు అని తేల్చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే చంద్రముఖిని మళ్లీ లేపినట్టేనని, పులినోట్లో తల పెట్టడమేనని మా నాయకుడు వైయస్ జగన్ ఎన్నికల సమయంలో చేసిన హెచ్చరికలు మరోసారి నిజం అని చంద్రబాబు నిరూపించుకున్నాడు. మాట ఇచ్చి తప్పిన చంద్రబాబును, మాట మీద నిలబడ్డ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇవాళ ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటున్నారు. జగన్ విశ్వసనీయతను, ఆయన చిత్తశుద్ధి, సంకల్పం ఎంత గొప్పవో మరోసారి ఈ సందర్భంగా అందరూ పోల్చి చూస్తున్నారు. చంద్రబాబు అధికారం నుంచి దిగిబోయే సమయం ఖజానాలో మిగిల్చింది కేవలం రూ.100కోట్లు. అదే వైసీపీ ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే నాటికి ఖజానాలో ఉన్న మొత్తం రూ.5000 కోట్లు. అటువంటి నేపథ్యంలో వాస్తవాలను దాచిపెట్టి ప్రజలకు అబద్దాలను నిస్సిగ్గుగా మాట్లాడారు. నిన్న చంద్రబాబు చెప్పిన మాటలను ఒక్కసారి చూస్తే.. "అభివృద్ధి చేస్తే సంపద సృష్టించబడుతుంది. సంపద సృష్టిస్తే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే మళ్లీ ఆ డబ్బుల్ని సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చు పెట్టే పరిస్థితి వస్తుంది. ఇవన్నీ చేసి రాబోయే రోజుల్లో నేను చెప్పిన ఫిలాసఫీ ప్రకారం మోరో మనీ ఉంటే మోరో క్యాపిటల్ వ్యయం ఖర్చు పెడతాం. మోర్ గ్రోత్ రేట్ వస్తుంది. మోర్ రెవెన్యూ వస్తుంది. సస్టైనబులిటీ వస్తుంది. ఆ సస్టైనబులిటీ వస్తేనే ప్రజలకు ఎంపవర్మెంట్ జరుగుతుందన్నారు.

## 9 నెలల్లో రూ.1.19 కోట్లు అప్పులు

ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 9నెలలు కావొస్తోంది. 9 నెలలకాలంలో దాదాపుగా రూ.1.19 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చారు. మరి అప్పులతో ఎక్కడ సంపద సృష్టించారు? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు? మీకు ఆర్థికంగా ఎక్కడ కలిసి వస్తుందో అవి మాత్రమే చేస్తున్నారన్నది నిజం కాదా? ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలను తీసేసి వారిని రోడ్డు మీదకు పెడుతున్నారన్నది నిజం కాదా వాలంటీర్లను, గ్రామ వార్డు సచివాలయాల్లో పోస్టులు కుదించడం దగ్గర నుంచి, బెవరేజెస్ కార్పొరేషన్, ఫైబర్ నెట్ కార్పొరేషన్, ఏపీఎండీసీ, పీల్డ్ అసిస్టెంట్లు, వైద్య ఆరోగ్య శాఖ ఇలా ఆయా విభాగాల్లో లక్షలమంది ఉద్యోగులను తొలగిస్తున్నది వాస్తవం కాదా? పైగా జగన్ ముందుచూపుతో, విజన్‌తో సముద్ర తీరం ఆధారిత ఆర్థిక వ్యవస్థలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ రంగంలోకి మూడు పెద్ద పోర్టులు, హార్బర్లు నిర్మిస్తుంటే.. వాటిని మీ వాళ్లకు తెగనమ్మాలనుకున్నది వాస్తవం కాదా, ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పుగా కొన్ని మెడికల్ కాలేజీలను కట్టడంతోపాటు, మరికొన్ని మెడికల్ కాలేజీలను శరవేగంగా నిర్మిస్తుంటే మొత్తంగా జగన్ గారు తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీలను ఇప్పుడు మీ మనుషులకు తెగనమ్మే ప్రయత్నంచేస్తున్న మాట వాస్తవం కాదా? ఇక సంపద సృష్టి ఎక్కడ జరుగుతోంది. సంపదలు ఏమైనా సృష్టిస్తున్నారంటే అది మీకోసం తప్ప, మీ నాయకులకుకోసం, చంద్రబాబునాయుడుగారి మనుషులకోసం తప్ప మరెవ్వరికీ కాదు. ఇసుక, మద్యం మాఫియాలు నడిపి మీ కార్యకర్తల జేబులు నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇసుక, మట్టి, క్వార్ట్జ్, ఫ్లైయాష్ ఇలా దేన్నీ వదలకుండా దోచుకుంటున్నారు. నియోజకవర్గాల్లో ప్రతి పనికీ ఎమ్మెల్యేలకు ఎంతో కొంత ముట్టజెప్పాల్సిందే.. ఈరకంగా సంపద సృష్టి మీ వాళ్లకు జరుగుతోంది తప్ప పేదలకు, సామాన్యులకు సంపద సృష్టి దక్కడం లేదు. మీ పార్ట్ నర్ పవన్ కళ్యాణ్ తో రెండు మూడు సినిమాలు తీస్తే వారికి వందల ఎకరాలు దోచి పెడుతున్నారు. సంపద సృష్టి అలాంటి వారికి జరగుతోంది తప్ప, రాష్ట్రానికీ, ప్రజలకూ కాదు అందుకే చంద్రబాబు సంపద సృష్టి అన్నది వట్టిమాటలేనని చెప్పకనే చెప్పారు. తానిచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేనని ముసుగు తీసేసి చెప్పారు. ఇప్పుడు ఈ విషయాన్ని ప్రజలకు నెమ్మదిగా, స్లోగా ఎక్కించే ప్రయత్నంచేస్తున్నారు. దాంట్లో భాగమే ఈ కొత్త నివేదికలు. తాను చేసిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ వాగ్దానాలను అమలు చేయలేక, ప్రజలకు ఇవ్వడానికి మనసు రాక, వారికి ఇచ్చేలా తగిన రీతిలో పరిపాలన చేయలేక, చేతగాని తనంతో, అసమర్థతతో కొట్టుమిట్టాడుతున్న చంద్రబాబు, ఆ నేరాన్ని జగన్ మీద నెట్టేయడానికి ఇప్పటికీ కుట్రలు చేస్తూనే ఉన్నారు. ప్రపంచాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేవేసిన, ఆర్థిక వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీసిన కోవిడ్ లాంటి సంక్షోభంలో ప్రజలను కన్నబిడ్డల్లా కాపాడుకున్న ప్రభుత్వం మీద నిందలు వేసి తప్పించుకోవడానికి యత్నిస్తున్నారు. దాంట్లో భాగమే తాజా ఆయన చెప్తున్న నీతి ఆయోగ్ నివేదిక. అసలు నీతి ఆయోగ్ పేరుమీద చంద్రబాబు విడుదలచేసిన రిపోర్టును చూస్తుంటేచాలా ఆశ్చర్యకరంగా ఉన్నాయి. ఒక రాష్ట్రం ఆర్థిక పనితీరు చెప్పాలంటే, ఒక ఏడాదికి, తర్వాత ఏడాదికి పోల్చి చూడ్డం సహజం. అంతే కాకుండా గత పదేళ్లకాలంలో ప్రగతి ఎలా ఉంది? అన్నది ఇయర్ బై ఇయర్ కూడా చూస్తారు. లేదంటో గత ఐదేళ్లతో, తర్వాత ఐదేళ్లతో పోల్చి చూస్తారు.

## సహజంగా ఎవరైనా చేసే పని ఇది

అలాగే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు, ఆయన నేతృత్వంలో పనిచేసిన ప్రభుత్వ పనితీరును ఆయన పనిచేసిన ఐదేళ్లకాలానికి, అంతకుముందు నాయకుడు పనిచేసిన ఐదేళ్లకాలానికి పోల్చిచూస్తారు. ఇద్దరి నాయకుల మధ్య తేడా ఏంటి? ఎవరి పనితీరు ఎలా ఉందో చూస్తారు. పోల్చే విషయంలో సహజంగా పాటించే విధానం ఇది. కాని చంద్రబాబు నాయుడు చూపుతున్న నీతి ఆయోగ్ నివేదికలో చంద్రబాబు దిగిపోయిన 2018-19 ఆర్థిక సంవత్సరంతో, వైయస్ జగన్ పరిపాలించిన ఐదేళ్లకాలంలోని 2022-23 సంవత్సరంతో పోల్చి చూస్తున్నారు. రెండు పరిపాలనా కాలంలో ఎంపికచేసుకున్న రెండు సంవత్సరాల మధ్య పోలిక చూడటం అనే కొత్త పద్ధతిని చంద్రబాబు మాత్రమే సిగ్గు లేకుండా ప్రవేశపెట్టారు. చంద్రబాబు గత పరిపాలనా కాలం అంటే 2014-19 మధ్య కోవిడ్ లాంటి సంక్షోభం ఏమీ లేదు. కాని జగన్మోహన్ రెడ్డి హయాంలో రెండున్నరేళ్లపాటు కోవిడ్ ప్రపంచంమీద దాడిచేసింది. మన దేశమే కాదు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంక్షోభాన్ని తీసుకు వచ్చింది. ఆర్థిక వ్యవస్థలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఉత్పత్తి లేదు, చేసిన వాటిని ఎగుమతి చేసే వీలులేదు, పంపిణీ వ్యవస్థలు లేవు. 2020లో మొదటి వేవ్, 2021లో రెండో వేవ్, 2023లో మూడో వేవ్ ఇలా ఆ రెండున్నర సంవత్సరాలు కూడా కోవిడ్ ప్రపంచంమీద దాడి చేసింది. ఇంతటి సంక్షోభం ఉన్నా దాన్ని ఎదుర్కొంటూ జగన్ మెరుగైన పనితీరు చూపించారు. వాస్తవంగా నీతి ఆయోగ్ రిపోర్టును చూస్తే కేవలం జగన్ హయాంలో ఫిజికల్ హెల్త్ ఇండెక్స్ బాగోలేదని, 13వ స్థానానికి దిగిపోయామని చెప్పారు. అదే నీతి ఆయోగ్ రిపోర్టులో కూడా కోవిడ్ లేని సమయంలో చంద్రబాబు హయాంలో కూడా రాష్ట్రం ర్యాంకు 13 కాగా, ఆ తర్వాత కోవిడ్ లాంటి సంక్షోభం ఎదుర్కొన్న జగన్ గారి ప్రభుత్వంలో కూడా రాష్ట్రం ర్యాంకు 13వ స్థానమే. చంద్రబాబు మూలధన వ్యవయం మీద కూడా పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. 2014-19 మధ్య కాలంలో, చంద్రబాబుగారి గడచిన ఐదేళ్లలో మూల ధన వ్యయం కింద సగటున ఏడాది రూ.13,860 కోట్లు ఖర్చుపెడితే, జగన్ హయాంలో కోవిడ్ లాంటి విపత్తు ఉన్నా సరే 2019-24 మధ్య సగటున ఏడాదికి రూ. 15,632 కోట్లు ఖర్చు చేశారు. ఇవి కాగ్ ఇచ్చిన లెక్కులు. మరి ఎవరు ఆర్థిక అరాచకవాదో ప్రజలు అర్థం చేసుకుంటారు.

## చంద్రబాబు హయాంలో క్షీణించిన రుణాల లభ్యతలో స్థిరత్వం

2024-25 అంటే నడుస్తున్న ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి 9 నెలలకాలంలో తెచ్చిన అప్పులు వారి లెక్కల ప్రకారమే రూ.73,635కోట్లు కాగా, అందులో మూలధన వ్యయం కింద పెట్టిన ఖర్చు కేవలం రూ.8894.98 కోట్లు మాత్రమే. కోవిడ్ లాంటి విపత్తు ఉన్నప్పుడు జగన్ హయాంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో అంటే 12 నెలల కాలంలో రూ.67,985 కోట్లు అప్పులు తెస్తే, అందులో సుమారుగా రూ.7300 కోట్లు మూలధన వ్యయం చేశారు. ఒక విపత్తు నడుస్తున్న సమయంలో, ఏ పనులు కూడా నడవని సమయంలో చేసిన ఖర్చు ఇది. మరి ఎవరు ఆర్థిక అరాచకవాది? ఒక రాష్ట్రం తానుచేసిన అప్పులు మీద చెల్లించే వడ్డీల వృద్ధిరేటు, జీఎస్డీపీ వృద్ధిరేటు కన్నా అధికంగా ఉంటే రుణాల లభ్యతలో స్థిరత్వం పూర్తిగా క్షీణించినట్టేనని గొప్ప ఆర్థిక నిపుణుడుగా, విజనరీగా తనను తాను ప్రకటించుకునే చంద్రబాబు కొత్త నిర్వచనం చెప్పారు. 2013-14లో విభజిత రాష్ట్రం జీఎస్డీపీ రూ.4,64,272 కోట్లు అయితే, వడ్డీ చెల్లింపులు రూ.7,488 కోట్లు. అదే 2018-19లో రాష్ట్ర జీఎస్డీపీ రూ.8,73,721 కోట్లు అయితే, వడ్డీల కింద చెల్లింపులు రూ.15,342 కోట్లు. అప్పులపై కట్టే వడ్డీ వృద్ధిరేటు 15.42శాతం కాగా, జీఎస్‌డీపీ వృద్ధిరేటు 13.48శాతం. అంటే చంద్రబాబు తాజాగా చెప్పిన నిర్వచనం ప్రకారం చేస్తే మీ పాలనలోనే రుణాల లభ్యతలో స్థిరత్వం పూర్తిగా క్షీణించిందని చాలా స్పష్టంగా అర్థమవుతోంది. ఇంత దారుణమైన పాలన అందించిన చంద్రబాబును ఆర్థిక అరాచకవాది అనడం తప్పవుతుందా?

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూటకో మాట

ఇలా అబద్ధాల మీద అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చంద్రబాబు నిరంతరం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. అప్పులుమీద కూడా చంద్రబాబు చేస్తున్న డ్రామాలు, గిమ్మిక్కులు మనం చూస్తూనే ఉన్నాం. ఎన్నికల ప్రచారంలో రాష్ట్రం అప్పులు మీద ఇలాంటి ప్రచారం చేశాడు. కాని అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క ఆధారాన్ని కూడా చూపించలేకపోయాడు. 05.04.2022న రాష్ట్రం శ్రీలంక అవుతోందంటూ చంద్రబాబు ప్రకటన చేశారు. 17.05.2022న శ్రీలంక పరిస్థితికి రాష్ట్రం కూతవేటు దూరంలో'.. అని చంద్రబాబు పార్ట్ నర్ పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశాడు. 07.04.2024న రాష్ట్ర అప్పులు ఏకంగా రూ.12.50 లక్షల కోట్లు అని చంద్రబాబు గారి వదినమ్మ పురంధీశ్వరి గారు ప్రకటించారు. కేంద్రానికి కూడా ఫిర్యాదు చేశారు. 2024 ఎన్నికలకు కొన్నాళ్ల ముందు చంద్రబాబుకు వంతపాడే ఒక దినపత్రిక ఒకాయనను పట్టుకొచ్చి, ఆయన ఆర్థిక నిపుణుడు అని ప్రకటించి ఆయనతో రాష్ట్ర అప్పు రూ.14 లక్షల కోట్లు అని చెప్పించారు. అప్పుల లెక్కలపై తన మాటలపైనే చంద్రబాబుకు నిలకడలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన, అప్పుల పైన ఇంత దారుణంగా ప్రచారం చేసిన చంద్రబాబు మే 29, 2023న రాజమండ్రిలో సూపర్ సిక్స్ అంటూ హామీలను ప్రకటించారు. తర్వాత అధికారంలోకి వచ్చాక తానిచ్చిన హామీలు నిలబెట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజలను మోసం చేయడానికి డబ్బుల్లేవు, కొండల్లా అప్పులున్నాయి, చూస్తే భయమేస్తోందని కథలు చెప్పడం ప్రారంభించాడు. జూలై 10, 2024న ఆర్థికశాఖ పై రివ్యూ చేస్తూ.. రాష్ట్ర అప్పు రూ.14 లక్షల కోట్లు అని లీక్ చేశారు. ఆ తర్వాత అసెంబ్లీ తొలి సమావేశాల ప్రారంభం సందర్భంగా జూలై 22, 2024న గవర్నర్ ప్రసంగంలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ అప్పులు ఉన్నాయని చెప్పించారు. అదే అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదలచేస్తూ రాష్ట్రం అప్పులు రూ.12,93,261 కోట్లు ఇది ఆర్థిక విధ్వంసం అంటూ కొత్త లెక్కలు చెప్పారు. చివరకు అప్పులు మీద తాను చెప్పిన అంకెలు నిజం అని నిరూపించేందుకు చివరకు బడ్జెట్ను కూడా వాయిదా వేశాడు. నవంబర్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో మాత్రం అప్పులు రూ.4,91,734 కోట్లు అనిమాత్రమే చూపించాడు.ప్రభుత్వ గ్యారెంటీలకు చెందిన అప్పులు రూ.1,54,797 కోట్లు అంటే ఇవి రెండూ కలిపితే రూ.6,46,531 కోట్లు. అంటే చంద్రబాబు గతంలో అప్పులపై చేసిన ప్రకటనలు అన్నీ అబద్ధాలే అని స్పష్టం అయ్యింది. బడ్జెట్ సాక్షిగా చెప్పిన లెక్కలను కూడా కాదంటూ ఇప్పుడు చంద్రబాబు నేటి వరకు మొత్తం అప్పులు రూ.9.75 లక్షల కోట్లు మరో కొత్త లెక్క చెబుతున్నాడు. ఒక్క మాట మీదైనా చంద్రబాబుకు నిలకడ ఉందా? పోనీ చంద్రబాబు అప్పులు తీసుకు రావడంలేదా? అంటే ప్రతి మంగళవారం ఆర్బీఐ తలుపు కొడుతూనే ఉన్నాడు. ఈ తొమ్మిది నెలల కాలంలో అన్నిరకాల అప్పులు కలిపి సుమారు రూ.1.19 లక్షల కోట్లు తెచ్చారని తెలిపారు.

# చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి చర్యలు : డీఆర్‌డీఏ పీడీ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి అన్నివిధాల చర్యలు చేపడుతున్నట్లు డీఆర్డీఏ ప్రాజెక్టు అధికారి నాగరాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా కోఆర్డినేటర్ అరుణకుమార్తో కలిసి చెక్కనగిషీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో వసతులు, యంత్రాలు, మహిళా కళాకారులు తయారు చేసిన వస్తువులు పరిశీలించి నిర్వాహకులు జాకీం హుస్సేన్, గౌసియాబేగంలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన్ డిసీక్‌- వన్ ప్రొడెక్టో భాగంగా ఉదయగిరి చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి ఏమి చర్యలు చేపట్టాలి. మార్కెటింగ్ సౌకర్యం, ప్రభుత్వం నుంచి ఏలాంటి సాయం అందించాలనే అంశంపై ఉన్నతాధికారులతో చర్చించి తదుపరి చర్యలు చేపడతామన్నారు. చెక్కనగిషీ కేంద్రంలో ఎక్కువమందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్రంలో కళాకారులు తయారు చేసే అన్నిరకాల వస్తువులను నిర్వాహకులు ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భవనం శిథిలావస్థకు చేరిందని, నూతన భవనం మంజూరు చేయాలని ఆమెకు విన్నవించారు.

**నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి :** ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని డీఆర్డీఏ పీడీ నాగరాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో సీసీలు, వీవోఏలు, వలంటీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శిక్షణ పొందిన వీవోఏలు, వలంటీర్లు క్రమం తప్పకుండా ప్రతినిత్యం కేంద్రాలను నిర్వహించాలన్నారు. కేంద్రంలో నిరక్షరాస్యులకు పుస్తకాల ద్వారానే కాకుండా వీడియోల ద్వారా అవగాహన కల్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకంతో విద్యుత్ను ఆదా చేయడంతోపాటు బిల్లుల చెల్లింపు నుంచి ఆర్థికపరంగా ఉపశమనం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పాజీ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి ఏ.లలిత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం సిరిపురంలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.లలిత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ ఏడిఏ సిహెచ్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. వ్యవసాయ వాటిలో వచ్చే తెగుళ్లు వాటి నివారణ చర్యల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకోవాలని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలన్న పంటను అమ్ముకోవాలని రుణం జీరో వడ్డీ పొందాలన్న ఈక్రాప్ అనేది ముఖ్యమని కాబట్టి ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వారిపై చిరు పొట్ట దశలో ఉన్నదని అక్కడక్కడ వరిలో సుడిదోమ, కంకినల్లి మరియు ఫాల్స్ స్మార్ట్ కనిపిస్తున్నాయని అన్నారు. సుడిదోమ నివారణ చర్యలు సాధనంగా వరి పండించే రైతులకు సుడిదోమ కలిగించే నష్టం పై అవగాహన కలిగి ఉండాలని, ఈ తెలుగులో ఆశించిన వెంటనే వరి పొలం నుండి ఒక్కసారిగా నీటిని తీసివేసి, తరువాత నివారణకు పురుగు మందు పిచికారి చేయాలని తెలిపారు. ఎక్కువగా యూరియా వాడడం వలన వరిలో సుడిదోమ అగ్గి తెగులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందున, సుడిదోమ నివారణకు ఫైమెట్రిన్ అనే మందు ఎకరాకు 1.33.2 గ్రామ చొప్పున పిచికారి చేయాలని అలాగే సిస్టమిక్ ఫక్షైడ్ కావడం వలన నెమ్మదిగా పనిచేయడం మొదలు పెడుతుంది, లేదా డైనోట్రాన్ అనే ముందును కూడా సుడిదోమ నివారణకు వాడవచ్చని లేదా ట్రైపులుమేజో ఫైరింగ్ అనే ముందును ఎకరాకు 94 ఎం.ఎల్ చొప్పున పిచికారి చేయడం వలన సుడిదోమను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాయుడు రాంప్రసాద్, వీఏఏ బలరాం మరి రైతులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి : ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీలకు సంబంధించిన అన్ని ఆస్తులను పంచాయతీకార్యదర్శుల లాగిన్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని బోయలచిరువెళ్ళలో పర్యటించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీల పరిధి లోని సచివాలయాల భవనాలు, పాఠశాలల, అంగన్ వాడీకేంద్రాల భవనాలు, త్రాగునీటి పథకాలు, రోడ్లు, తదితరాలన్నింటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈప్రక్రియను ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్, మండల విస్తరణాధికారి డేవిడ్‌లు పరిశీలించారు. ఆస్థుల నమోదు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని ఎండివో సూచించారు. ప్రతి ఇంటిని జియోటాకింగ్ 100కి నూరుశాతం పూర్తిచేయాలన్నారు. గ్రామాల్లో ఆయా కుటుంబాలకు మ్యాపింగ్‌కాని సభ్యులుంటే త్వరగా మ్యాపింగ్ చేయాలని కూడా ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మాణంలో ఉన్న క్యాటిల్‌షెడ్‌ను పరిశీలించారు.

ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ చెవుల వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వాహనాలను జాగ్రత్తగా నడపాలి : సీఐ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ సూచించారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆత్మకూరులోని ఆంధ్రాఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులకు రోడ్డుభద్రత గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్రవాహేలను నడిపేవారు హెల్మెట్లు ధరించాలని, నాలుగుచక్రాలవాహనాలను నడిపేవారు సీట్‌బెల్ట్ ధరించాలని ఆయన సూచించారు. మితిమీరినవేగం ప్రమాదకరమని, మానసికప్రశాంతతో వాహనాలు నడపాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని సిఐ సూచించారు. వాహనాలు ప్రమాదాలు జరుగకుండేలా తగిన జాగ్రత్తలు పాటించాలని, రోడ్డు నిబంధనలు తప్పకుండా అమలుజరగాలని, లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని గంగాధర్ సూచించారు. ఈకార్యక్రమంలో కాలేజి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ప్రదీప్‌రెడ్డి, డి.హరికృష్ణనాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు పూర్తయ్యేదెన్నటికో

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నిధులకొరత అని, ఇతరత్రా కారణాలని అనేక భవనాలు నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, పూర్తియిన భవనాలు వివిద కారణాలతో వినియోగంలో లేకుండా నిరుపయోగంగా దర్శనమిస్తుండడం అనాదిగా ఆనవాయితీగా ఉంది. మండలంలోని నువ్వురుపాడు అరుందతీయ కాలనీలో గత మూడేళ్లుగా ముళ్ళచెట్ల మధ్య ఒక అర్ధాంతరనిర్మాణ భవనం కన్పిస్తుంటుంది. అది అంగన్‌వాడీ భవనమని, శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని కాలనీవాసులు తెలిపారు. నువ్వురుపాడు, మహిమలూరు, అప్పారావుపాళెం, నాగులపాడు,చెర్లోయడవల్లి, సాతానుపల్లి, శ్రీనివాసపురం, పమిడిపాడుల్లో కూడా అదేమాదిరిగా భవనాల నిర్మాణాలు నిలిచిపోయి ఉన్నాయని ఆయా గ్రామాల వారు చెబుతుండేవారు. అప్పట్లో ఒక్కో భవనానికి 7లక్షల రూపాయలవంతున మంజూరు కాగా శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని చెబుతుండేవారు. ఆత్మకూరులో పలు భవనాల పరిస్థితి చూస్తే అత్యంత విడ్డూరంగా, విచిత్రంగా ఉంటుంది. 9సంవత్సరాలుగా ఆర్‌అండ్‌బి అతిథిగృహం భవనం, ఐదేళ్ళుగా ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాలభవనాల నిర్మాణాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. సాతానుపల్లి వద్ద నిర్మించిన పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్నాయి. మహిమలూరులో డ్వాక్రా భవనం 12సంవత్సరాలుగా శ్లాబ్‌లెవల్‌లో దర్శినమిస్తోంది. ఈవిషయమై అధికారులతో మేజర్‌న్యూస్ మాట్లాడగా ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 20 భవనాలు ఇలాగే ఉన్నాయని, నిధులు కొరతతో పనులు నిలిపివేవామని తెలుపగా తమవంతుగా ఏయి ద్వారా ఏఏ భవనానికి ఎంత నిధులు అవసరమో అంచనాలు వేయించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా నిధులు మంజూరు కాలేదని వారు పేర్కొన్నారు. మరి జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

## సూర్య డైరీని ఆవిష్కరించిన రూరల్ ఎంపీడీఓ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి.శైలేంద్రకుమార్ ఆధ్వర్యంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించడం జరిగింది ప్రజా సమస్యలను ఎత్తు చూపడంలో ముందుమని ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సూర్య పత్రిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ రిపోర్టర్ సురేష్ పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి సురక్షితంగా ఉండడి



**నగరి, మేజర్‌న్యూస్:** 36వ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా నగరి పట్టణం నందు హెల్మెట్ అవగాహన గురించి సుమారు 100 మందితో హెల్మెట్ ర్యాలీ నిర్వహించడమైనది ఇందులో నగరి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ అజీజ్ ,నగరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవ రెడ్డి, నగరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం మహేశ్వర్ మరియు ఆర్టీవో పోలీసు సిబ్బంది వివిధ వాహన కంపెనీల షోరూం సిబ్బంది, నగర యువత వారి వారి సొంత వాహనాలలో హెల్మెట్లు ధరించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి నగరి అంబేద్కర్ స్టాచ్ వద్ద నుండి పోలీస్ స్టేషన్ చావడి ఓం శక్తి టెంపుల్ నాగలాపురం జంక్షన్ తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి ఈ ర్యాలీని ముగించడమైనది ఇందులో సుమారు 100 మంది వరకు పాల్గొనడం జరిగింది దీని ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తప్పక ధరించాలి హెల్మెట్ ధరిస్తే నూటికి 90% ప్రాణాపాయం నుంచి మనం రక్షించుకోవచ్చు అనే విషయాన్ని అందరికీ అర్థమయ్యే విధంగా తెలియ చెప్పడం జరిగింది.

## మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పేరుతో వాకింగ్ ట్రాక్

**- వయోవృద్ధులకు అందుబాటులో వాకింగ్ ట్రాక్**






**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రజలకు ఉదయం, సాయంత్రం సేద తీరే విధంగా అందుబాటులో వాకింగ్ ట్రాక్ లేకపోవడంతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దానిపై దృష్టి సారించి శ్రీకాళహస్తి పట్టణం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వెలుపుల ఉన్న ఖాళీ ప్రదేశంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పేరుతో వాకింగ్ ట్రాక్ పచ్చదనంతో పరిమళింప చేస్తూ హంగులు రంగులతో అధునాతకరమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. త్వరలో ఈ వాకింగ్ ట్రాక్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభోత్సవం వేసి శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నారు, ఈ వాకింగ్ ట్రాక్ అందుబాటులో రావడంతో పట్టణంలో వయోవృద్ధులకు సాయంత్రం, ఉదయం పూట కొద్దిపాటి అలసట తినడమే కాకుండా కొద్దిపాటి ప్రశాంతంగా ఉండేందుకు ఈ వాకింగ్ ట్రాక్ అణువుగా రాబోతుంది.

## రాష్ట్ర ఉత్తమ అవార్డు అందుకున్న ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్ఐ శేషమ్మ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్సైగా పనిచేస్తున్న శేషమ్మకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు దక్కింది. రాష్ట్రస్థాయి అవార్డును ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ (ఐఏఎస్), ప్రొహిబిషన్ ఎక్సైజ్, పోస్ట్ మెన్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా చేతుల అందుకుంది.

## తిరుపతి అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు....

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం అమలపరిచి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర ప్రభుత్వ ప్రకటత పరంగా తిరుపతి అంబేద్కర్ భవన్ నందు 29 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ భవన్ చైర్మన్ డాక్టర్ పరమశివన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏడు రోజులు నిర్వహించే కార్యక్రమం శ్రీ చెల్లప్ప మేస్త్రి మెమోరియల్ అంబేద్కర్ భవన్, ఏపీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజు వక్త చే భారత రాజ్యాంగంపై ఉపన్యాసం, చర్చ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బహుజనులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని వారు సూచించారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలోని బొందు వీధిలో వెలసిన శ్రీ హనుమంతు లక్ష్మణ సీత సమేత కోదండ రామస్వామి ఆలయంలో ఉన్న ఆంజనేయ స్వామికి మంగళవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫిబ్రవరి 3న వసంత పంచమి నాడు పండు వార్షికోత్సవ సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో మూలవిరాట్లకు అభిషేకం స్వామివారికి సహస్ర నామ అర్చన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు:** పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రద్దు పేరిట..కార్మికులకు సౌకర్యాలు తగ్గించవద్దు

**-టీటీడీ ఇఓకు సిఐటియు వినతి**



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ రద్దు పేరిట కార్మికులకు సౌకర్యాలు తగ్గించవద్దని, టీటీడీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి,టిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు టి.సుబ్రహ్మణ్యంలు టీటీడీ ఈఓ శ్యామలరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం టీటీడీ పరిపాలనా భవనంలో కందారపు మురళి టీటీడీ ఈవో శ్యామల రావు తో కలిసి పలు అంశాలపై చర్చించారు.తిరుమల తిరుపతి దేవస్థానంలో 16 వేల మందికి పైగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,సొసైటీ కార్మికులు,కాంట్రాక్టా ర్మికులు,సెక్యూరిటీ, ఫారెస్ట్,ఇంజనీరింగ్, గార్డెన్,వాటర్ వర్క్స్,ఎఫ్ఎంఎస్,హెల్త్ తదితర విభాగాల్లో పనిచేస్తున్నారని వివరించారు. వీరికి వేతనాలు పెరగడం లేదని కాంట్రాక్టర్ల బాధలు వేధింపులు తప్పడం లేదని గుర్తు చేశారు. కార్పొరేషన్ లో విలీనాన్ని వ్యతిరేకిస్తూ అనేకమంది ఔట్ సోర్సింగ్,సొసైటీ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కై కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కోర్టులు ఇచ్చిన ఆదేశాల్ని టీటీడీ అమలు చేయడం లేదని వివరించారు. టీటీడీలో పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులు ,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,అందరికీ ఒకే రకమైన సౌకర్యాలు, వేతనాలు అందించాలని 31వ తేదీన జరిగే టీటీడీ బోర్డు సమావేశంలో సానుకూలమైన నిర్ణయాలు చేయాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. కార్మికుల సౌకర్యాలు తగ్గించబోమని వినతిపత్రంలో పేర్కొన్న అంశాలపై సానుకూలంగా చర్చిస్తామని చెప్పారు. బర్డ్ ఆసుపత్రిలో గత ఏడాది జనవరిలో జరిగిన మెడికల్ ఆఫీసర్ ఇంటర్వ్యూల ఫలితాలు నేటికీ వెల్లడి చేయలేదని ఆ కారణంగా రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కందారపు మురళి ఈ.ఓ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులు చేస్తున్న నిరసన దీక్షలు 161 రోజులకు చేరుకున్నాయని వారి న్యాయమైన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఎఫ్ ఎం ఎస్ కార్మికులకు, హెల్త్ కార్మికులకు లడ్డు,వడ,బ్రహ్మోత్సవ బహుమానం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. మహతి ఆడిటోరియం అనేక రిపేర్లతో ఉన్నదని దానిని ఆధునికరించాలని, సీట్లను రిపేరు చేయాలని తిరుపతి నగర ప్రజలకు అందుబాటులో ఉండేటట్టుగా మార్పులు చేపట్టాలని మురళి విజ్ఞప్తి చేశారు. సమస్యలపై సానుకూల నిర్ణయాలకై చర్చిస్తామని టీటీడీ ఈఓ శ్యామలరావు నేతలకు హామీ ఇచ్చారు.

## పాకాల మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పాకాలలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన జరిగింది. మండలంలోని సమస్యలను అధికారులను, ప్రజాప్రతి నిధులను, పంచాయతీ సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో యుద్ధ ప్రాతిపదికన పరిష్కారమయ్యే పనులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం రోడ్డు వెడల్పు పనుల్లో స్థలం ఇచ్చిన రైతుకు ధన్యవాదాలు తెలిపారు. 12 కోట్ల రూపాయలతో దామల చెరువు – కొమ్మిరెడ్డిగారిపల్లి రోడ్డు వెడల్పుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కొమ్మిరెడ్డిగారిపల్లి రోడ్డు వెడల్పు 3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్థామని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ళు మంజూరు చేయాలని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చిన ఎమ్మెల్యే, పదిపుట్లబయిలు, పేరసానిపల్లి పరిసర ప్రాంతాలలో ఏనుగుల దాడిలో ధ్వంసం అయిన పంటకు నష్ట పరిహారం త్వరగా రైతులకు పంపిణీ చేయాలని అధికారులకు తెలిపారు ముఖ్యంగా రైతులు వాళ్ల సొంత పొలంలో ఉన్న టేకు, వేప చెట్లు వారి అవసరాల నిమిత్తం తీసుకెళితే ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన స్థానిక రైతులు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే టేకు, వేప చెట్లు తీసుకువెళ్లే రైతులకు అనుమతి పత్రాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు తెలిపారు రమనయ్యగారి





స్కూలు అభివృద్ధి పనులకు 50,000 తన వంతు సహాయార్థం ఇస్తానని తెలిపారు. అడవిపల్లి రిజర్వాయర్ నుండి పాకాలకు నీళు తీసుకు రావడానికి ప్రతి పాదనలు కలెక్టర్‌కు పంపాలని సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవోకి తెలిపారు. ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ




**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశిరాల గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్‌టియు పిఏపీ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన 10 వ తరగతి స్టడీ మెటీరియల్‌ను 100 మంది విద్యార్థులకు దాత విశ్రాంత ఉపాధ్యాయులు త్యాగరాజులు నాయుడు ప్రస్తుత చిత్తూరు జిల్లా సాక్షరతా సమితి ఉద్యోగి సహకారంతో ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఎస్ టి యు రూపొందించిన స్టడీ మెటీరియల్ను మా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసిన త్యాగరాజు నాయుడు దాతృత్వానికి ధన్యవాదములు అని తెలియజేశారు. ఈ సందర్భంగా దాత త్యాగరాజు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి ఉన్నత ఆశయాలతో జీవితంలో ఎదగాలని తెలియజేశారు. ఎస్ టి యు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు విద్యార్థులకు ఉపయోగకరంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పదో తరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా మంచి మార్కులు సాధించడానికి సాధనంగా ఈ మెటీరియల్ ను రూపొందించారని, మెటీరియల్ తయారు చేయడానికి కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టి యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి గార్లకు ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించడానికి కష్టపడి చదవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సాక్షరతా సమితి సూపర్వైజర్ కందేశ్వర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు సుల్తాన్, భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నవీన్, నరసింహారెడ్డి, మురళీధర్ రెడ్డి, కనకాచారి, నీలవేణి, మహేష్, షణ్ముగం, అరుణ, సబిత, రాజేశ్వరి, ఉష, భారతి, మంజుల, వాణి పాల్గొన్నారు.

# సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించండి

## - కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలోనే చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయటం మానుకోవాలని కమిషనర్ సూర్యతేజ ప్రజలకు తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 44వ డివిజన్ పెద్ద బజార్, ముంగమూరి వారి వీధి, బార్కాస్ రోడ్డు, రాయాజీ వీధి, తిప్పరాజు వారి వీధి, శివ ప్రియ హొటల్, కలెక్టరేట్, మహబూబ్ ఖాన్ పార్క్ తదితర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి హెచ్చరించాలని మరలా అదేవిధంగా ప్రవర్తిస్తే భారీ జరిమానాలు విధించాలని ఆదేశించారు. రోడ్లపై పార్క్ చేసి ఉన్న నిరుప యోగంగా ఉన్న వాహనాలను గుర్తించి ట్రాఫిక్ పోలీస్ విభాగం వారి దృష్టికి తీసుకెళ్లి ఆయా వాహనాలను వెంటనే రోడ్లపై నుంచి తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగరవ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తమ ప్రాంగణాల్లోనే తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సాధ్యమైనంతవరకు పబ్లిక్ రోడ్లపై వాహనాల పార్కింగ్‌ను మానుకోవాలని కమిషనర్ సూచించారు. డివిజన్ పరిధిలో డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా జరిగేలా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. చిన్న బజారు ప్రాంతంలోని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతంలో పశువుల సంచారాన్ని నియంత్రించేలా గేట్లు ఏర్పాటు చేయాలని, మహబూబ్ ఖాన్ పార్కు నందు లైటింగ్, పచ్చదనం కొరకు పూల మొక్కలు, చెట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. డివిజన్ పరిధిలో ఖాళీ స్థలాలను గుర్తించి జంగల్ క్లియరెన్స్ చేయించాలని, స్థల యజమానులకు నోటీసులు, పిదప హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి పిదప ఖాళీ స్థల పన్నులు వసూలు చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్‌రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఏడీహెచ్ ప్రదీప్ కుమార్, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి ప్రకాష్ బాబు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**


నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**


# 10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలను సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. లివర్ సమస్యతో బాధపడుతున్న వర్షిత్‌కు 10లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం విజయవాడలోని వీపీఆర్ నివాసంలో అందించారు. ఇందుకూరు పేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఈదూరు మధు కుమారుడు వర్షిత్(9) లివర్ సమస్యతో బాధపడుతున్నారు. లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఈ విషయాన్ని జనసేన నాయకులు గుడి హరిరెడ్డి వేమిరెడ్డి దంపతులకు తెలియజేశారు. వెంటనే స్పందించిన వారు.. సీఎంఆర్ఎఫ్‌లో నమోదు చేయించారు. ఈ విషయంలో వేమిరెడ్డి దంపతుల కుమారుడు అర్జున్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఈ నేపథ్యంలో మంగళవారం 10 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. సదరు బాధిత కుటుంబానికి అందించారు. వర్షిత్ ఆరోగ్యం మెరుగుపడి, ఉత్సాహంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి, శేఖర్, అశోక్, ఇతర సభ్యులు తదితరులు ఉన్నారు.

# సూర్య డైరీను ఆవిష్కరించిన యువత అధ్యక్షుడు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** సూర్య దినపత్రిక 2025 డైరీను ఆవిష్కరించిన తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు అన్నంగి ఆదిశేషయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక వాస్తవ కథనాలను ప్రచురిస్తూ ఏ రాజకీయ పార్టీకి కొమ్ము కాయకుండా నిజాన్ని నిర్భయంగా చూపుతుందని ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా నిలిచిందని సూర్య దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేకరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.


# సూర్య డైరీని ఆవిష్కరించిన తహసిల్దార్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తహసీల్దార్ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను తహసీల్దార్ శివ కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పొదల కూరు రిపోర్టర్ మురళి పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేయండి

## - కమిషనర్ సూర్య తేజ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్ను, తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి, 100శాతం లక్ష్యాలను సాధించాలని కమిషనర్ సూర్యతేజ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి సచివాలయం పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఒక్క ఆస్తి యజమానికి నోటీసులు జారీ చేసి నిర్దేశించిన సమయంలోపు చెల్లించని పక్షంలో తాగునీటి కుళాయి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరికలు తెలియజేయాలన్నారు. అందుబాటులో లేని భవన యజమానులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. నగరంలో అభివృద్ధి పనులకుగాను ప్రతి అడ్మిన్ కార్యదర్శి వారికి సంబంధించిన సచివాలయ పరిధిలోని నిర్దేశించిన ఆస్తి పన్నులు వసూలు చేసిన యెడల నగరం ఎంతో అభివృద్ధి చెందుతుంది. సచివాలయాలు వార్డు ప్రజలకు అర్థమయ్యే విధంగా సచివాలయ బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రతి పరిపాలన కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ప్రైవేట్ బిల్డింగ్లలో ఉన్న సచివాలయాలను ఆయా వార్డు ప్రజలకు సౌకర్యం కొరకు వార్డు పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నచో బదిలీ చేసేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు లోకనాథం, శ్రావణ్, శరత్, వంశీ నాథ్‌రెడ్డి, సందీప్, కార్తీక్ రెడ్డి, ఏ1 గుమస్తా కృష్ణ కిషోర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 29 నుండి 31 వరకు ఇంటర్వ్యూలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మైపాడు రోడ్, జాఫర్ సాహెబ్ కాలువ, సత్యనారాయణ పురం నుండి మైపాడు గేటు కూడలి వరకు గల 200 షాపులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొనేందుకు వీధీ విక్రయదారులు, వ్యాపారస్తులు దరఖాస్తులు చేసుకొన్నారు. దరఖాస్తులు చేసుకొన్న వీధీ వ్యాపారులకు ఈ నెల 29 వ తేది నుండి 31వ తేది వరకు నెల్లూరు నగర పాలకసంస్థ టౌన్ వెండింగ్ కమిటీ (టీవీసీ) ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ లు జరుపబడును.కావున దరఖాస్తు చేసుకొన్న వీధీ విక్రయదారులు, వ్యాపారస్తులు నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు సంబంధిత తేదీలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు. దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు వచ్చేటప్పుడు ఒరిజినల్ ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, మూడు ఫోటోలు, పాన్ కార్డు, గుర్తింపు కార్డులతో ఇంటర్వ్యూలకు హాజరు కావలెను అని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఒక ప్రకటనలో తెలియజేశారు.